ప్రయాణ సన్నాహం

(ఆంధ్ర దేశంలోని కథకుల్లో మునిమాణిక్యం, మునిమాణిక్యమే! —అని 'ఢంకా' బజాయించి చెప్పగలం.

"మా ఆవిడ ముడిలోని ఎర్రని మందారపువ్వం ఒంటరిగా ఉండి నావంక చురచుర చూసింది..."

ఆహా! యేమివర్ణన! కాంతంయొక్క ప్రణయంతో కూడుకొన్న కోపాన్ని సూచించేందుకు వుపమానంగా ఎర్రని మందారపువ్వం తీసుకొన్నాడు. అందులో ఆపువ్వం కాంతం తలలో ఒంటరిగా వుండట—అంటే కాంతం యొక్క కోపతీవ్రత తన మనస్సులో యెంత వేదన, తపన కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూపెట్టారు.

అసలు కాంతం కాలంచేసినతర్వాత కాంతం కథకుడి కలం సాగదని అతడు అధైర్యపడ్డాడు, మనంఅ ధైర్యపడ్డాం కాని, అసలు కాంతమే తానూ తానే కాంతగా వున్న మునిమాణిక్యంగారి కలానికి ఆటంకమేముంది?)

౧

హంపీప్రయాణం అనుకున్నరోజునుంచీ ఆవిడకు నామీద ఇంతవరకుంది ముక్కు ముడుచుకొని, మూతి మూరెడుపొడుగు చేసుకొని బుసలుకొడుతూవుంది. పోనీ ఆవిడను కూడా తీసుకొని వెడదామా అంటే, అయిదుగురు పిల్లలతో

ఆమె కదలటమూ కష్టమే. కదిలినా వంద రూపాయలన్నా వదలందే యాత్ర పూర్తిగానూ కాదు. నేనైతే ఒంటరిగా పది రూపాయల టిక్కెట్టుమీద ఇట్టే వెళ్ళి రావచ్చు.

ఆవిడతో ఈమాట అనకముందే నేను చేయవలసిన ప్రయత్నాలన్నీ చేసేసుకొన్నాను. జీర్ణ కర్ణాటక సామ్రాజ్యం హంపీయాత్ర, హంపీ క్షేత్రం మొదలైన పుస్తకాలన్నీ కొని ఓమారు చదివేసి పెట్టెలో జాగ్రత్త చేశాను. ప్రయాణానికీ, అక్కడ మూడురోజుల మకాంకూ, కావలసిన సరంజామా అంతా కూర్చుకొన్నాను. చలికి రెండు స్వెట్టర్లూ, కప్పుకుంటానికి ఒక మంచి రగ్గూ, అందు ముఖ్యమైనవి జ్వరం రాకుండా జాగ్రత్తపడటానికి క్వైనైనూ, తలనొప్పివస్తే ఉపయోగించటానికి కెఫియాస్పిరిన్, ఒక అమృతాంజనంసీసా, ఒక ఫ్రూట్‌సాల్టు బుడ్డీకూడా సంపాదించి ఉంచేశాను.

అన్ని ప్రయత్నాలూ అయినతరువాత మాఆవిడతో అనేశాను హంపీ చూసివస్తానూ అమటా అని. “ఎందుకండీ వెళ్ళటం. మీకు సెలవొస్తేసరి ఇంట్లో కాలు నిలువదు. హాయిగా పిల్లలతో కలిసి ఇంటిపట్టున ఉండక, పైగా ఇరవై రూపాయలదోదండగా !” అన్నది ఆవిడ. “ఆడదానికి నీకేం తెలుస్తుంది. అక్కడ చాలా విషయాలున్నాయి చూడటానికి. పూర్వపురోజులలో మనరాజులువేలిన ఒకసామ్రాజ్యానికి అది రాజధాని. వాళ్లుకట్టిన భవనాలూ సుందరమైన దేవాలయాలూ, తీర్చినవీధులూ అక్కడ వున్నాయి. ప్రకృతి పచ్చపట్టుచీర గట్టుకొని, పూలరవిక తొడుక్కొని

ఉత్కృష్టమైన కిరీటంలా ఒక్కొక్క ప్రకాశం చేస్తూ ఉంటుంది. ఆ నాగరక జన నివాసాలూ, ఆ శిల్ప చాతుర్యం, ఆ దేవాలయాల శోభా, చూచి తీరాలి అన్నాను.

నేను ఈ విషయాలన్నీ చెబుతూ ఉన్నంతసేపూ ఆవిడ ఎం తో ఓపికగా విన్నది. ఆవిడ అంత ఓపిగ్గా వినటమూ, ఆనందించటమూ, చూచి నేను ఎంతో గర్వపడ్డాను. ఒక్క పెండ్లామునికి నేను ఒకానొక విషయాన్ని గురించి నచ్చచెప్ప గలిగానుగదా అనినా అహంకారము. ఆమె చివరదాకా విని "అయితే అటువంటి ప్రదేశం చూడటం నాకూ ఇష్టమే" అ న్నది. ఒక అఖండ విజయాన్ని సంపాదించినట్లు సంతోషిం చాను.

ఒక్కక్షణముండి, "హంపీ, అంత చక్కని ప్రదేశమైతే నే నూ వస్తాను. నాకర్మం ఏంకాలింది?" అన్నది మా ఆడది. ఆవిడ న్నమాట తప్పేమనపికాదు. వస్తానూ అని అన్నదో ఫచ్చిరిం దన్నమాటే! ఏమిటా గతి అని ముఖం వేలేశాను. ఆవిడ రా వటం అంటే చాలా ప్రయాణత్రో కూడుకొన్న విషయమని మళ్ళీ నచ్చజెప్పాలె. ఇప్పుడు కాదు రాత్రికి.

ఈ విషయమై మాట్లాడ్దామూ అనుకొని అప్పటికి మౌ నం వహించాను. అయితే మా కాంతం ముఖకవళికల్లో నా అ నుమానాన్ని గ్రహించింది. నేను సందేహిస్తున్నానని పసిప ట్టేసింది. "పోనీలెండి, నన్ను తీసికెళ్ళటం అంటే వస్తుందా! తమ రున్నన్ని దేశాలైనా తిరగవచ్చు; ఆఁ. ఇవన్నీ సాగవు. నేనూ మీతో వచ్చి తీరుతాను." అని కచ్చితంగా చెప్పేసింది ఆవిడ

"రాత్రికి మాట్లాడుతాగా ఆవిషయం" అన్నాను.

"ఏమిటి మాట్లాడేది? బట్టలు సర్దుకొంటాను" అన్నది.

"పిల్లలూ?" అన్నాను నేను ఆశ్చర్యంగా. "పిల్లలూ వస్తారు. వాళ్ళకుమట్టుకు సరదాగా ఉండదా?" అనేసింది నిక్కచ్చిగా.

"అయితే ఇప్పుడు యావన్మందీ బయలుదేరాలిసిందే?"

"ఆ"

"ఈసంసారాన్ని అంతా నేను హంపీ మోసుకెళ్ళాలిసిందే?"

"ఆఁ ఓ" పెద్దసంసారం! మీరేమీ మోయనక్కరలేదు. రైలుదాకా నడిచేస్తాము. రైల్లో మేమంతట మేమే ఎక్కుతాము. రైల్లోకూర్చుంటే అదే మోసుకెళుతుంది! సరేనా!" అన్నది విషయాన్ని అంతా తెగేసి, అందులో ఒక్కపిసరు బాధ అయినా నాకేమీ లేనట్లు తేలుస్తూ.

"అదికాదు కాంతం' మాట"

అని చటుక్కున అనేశాను. పొరపాటున నోరుజారి అన్నాను. "కాదు" అన్నముక్క అనటమే తరువాయి వచ్చేసింది ఆమెకు బుస్సున కోపం. తాచుపాములాగ జర్రున జారిపోయింది ఆవిడ తనవంటఇంట్లోకి. వెధవబుద్ధికి పట్టులేదు. నాఉద్దేశాన్ని రాత్రిదాకా ఉండబట్టలేకపోయింది. మాట జారింది.

౨

రాత్రికి మామూలువేళకు భోజనానికి వెళ్లాను. అవిడ నాతో మాట్లాడదే! మూతి మూరెడు చేసుకొంది.

"నెయ్యి?"

"అక్కడే ఉంది గిన్నెలో"

"పిల్లలు నిద్రపోయినారా?"

"పోయారు"

"పెద్దతల్లి సంగీతం సాధనచేసిందా?"

"ఆ"

"పులుసు వేస్తావా?"

"ఇవ్వాళ పులుసు లేదు."

"పోనీ మజ్జిగ పొయ్యి."

"మీపక్కనేఉంది సత్తుతప్పాలె. పోసుకోండి"

ఇవీ ప్రశ్నోత్తరాలు ఆరోజు భోజనందగ్గర. రోజూ ఏదో పిచ్చాపాటీ మాట్లాడుకొంటూ సరససల్లాపాలతో అరగంట చేసేభోజనం ఆరోజు అయిదునిమిషాల్లో అయిపోయింది. బైట ఆకాశంలో మబ్బులు కమ్మినాయి. భయంకరంగాఉంది. తలుపు సందుల్లోనుంచి వచ్చేగాలికి దీపం ఎగిరిఎగిరి పడుతున్నది. మూఆడ ముడిలోని ఎర్రని మందారపుష్పం ఒంటరిగా ఉండి నా వంక చురచుర చూస్తున్నది.

3

ఈ బిట్ క్వొశ్చెన్సు—అండ్ షిట్ ఆన్సర్సు—వ్యవహారం అయి పోవటంతోనే నేను బైటికొచ్చి సిగరెట్టు కాల్చుకుందామని నిప్పుపెట్టెకోసం వెదికాను. ఎక్కడా కనిపించలేదు. "కాంతం'

విప్పిపెట్టి?" అన్నాను. వంటఇంట్లోనుంచి విసిరివేసింది నా కాళ్ళముందు. మొదలకుండా సిగరెట్టు వెలిగించుకొని, చాలి మెల్లగా చెబుతాను. నేను తొందరపడటం ఎందుకూ! అనుకొని ఊరుకొన్నాను.

నేను అక్కడనుంచి పోనేలేదూ, అప్పుడే రెండు నిమిషాల్లో పసుపు చెంగుతో తుడుచుకుంటూ వచ్చేసింది గుండు చెంబుతో నీళ్లు పట్టుకొని.

"అప్పుడే అయిందా భోజనం?"

"ఆ"

"ఏంతిన్నట్టూ?"

"ఏదో" నాఇష్టం."

సరే, పో అని నేనూ ఆమె వెంటనే నడిచాను. గదిముందు నడవలో పిల్లలు నిద్రపోతున్నారు. రోజూ, నాగదిలోఉండే ఆ మొమంచం ఇవ్వాళ బైటకొచ్చింది!! ఆమెగారు నీళ్ళచెంబు బల్లమీద పెట్టేసి, దీపంతగ్గించి చటుక్కున పడుకొని ఊరుకొంది ముడుచుకొని మూడంకెలాగ. దగ్గరకువస్తేనా, ఏదైనా మాటామంతీ చెప్పుకోవటం! బుసలుకొడుతుంటే!

"కాంతం?" జవాబులేదు.

"అప్పుడే నిద్దా? ఇదిగో మాట."

"ఇప్పుడేంమాట పడుకోండి"

"అయితేచూడూ నాకు నిద్ర రావటంలేదు. చదువుకొంటాను. కళ్ళజోడు ఎక్కడపెట్టావో చెప్పగలవా?"

"ప్రేమా?"

"ప్రేమా అంటే ఎల్లాగ? ఉత్తమురాలైనభార్య ఇల్లాగనే ప్రవర్తించాలికదా? నావస్తువులన్నీ జాగ్రత్త పెట్టాలె. ఏవి...ఎక్కడ ఉన్నవి తెలుసుకోవాలె"

"మీకు నావస్తువులు ఏవి ఎక్కడఉన్నవో జాగ్రత్తపెట్టి చూస్తున్నారా? కాటిక్కాయు కనపడక ప్రొద్దున నేను ఘంట వెతుక్కున్నాను" అన్నది విసుగుతో.

"ప్రేమగా ఉండాలె కాంతం — చూశావా ప్రేమా అంటే......"

"అంటె?"

"అంటే...నాహృదయం నీవు అర్థంచేసుకోవాలె. నాకు అన్నివిధాలా సాయపడాలె" అన్నాను. అంతకంటె ఎక్కువగా నిర్వచనం చేయలేకపోయినాను."

"నేను మీకు సాయపడనూలేను. మీరునాకు సాయపడనూలేరు. ప్రొద్దున మీకు నిద్రలేచేసరికి ఇడ్డెనలు వండిపెడదామని మినప్పిండి రుబ్బి, రుబ్బి చేతులు పడిపోయినాయి. నాకెవరు సాయంచేశారూ? ఏమిటో! "ఎవరికివారే యమునాతీరే!" అన్నది వేదాంత ఫక్కిలో మాటలుసాగదీస్తూ. ఆధోరణిలో దిగిందో, ఆప్రవాహం ఇక మళ్ళదు.

"కాంతం" అని పెద్దగాపిలిచాను.

"చాల్లెద్దురూ!" అన్నది విసిరికొట్టినట్టు.

"ఇప్పుడూ......ఇంతకూ......ప్రొద్దున నేను 'కాదు'

అని అన్నమాటకే కాదూ ఈకోసం అంతా. పోనీ నీవే చెప్పు. పిల్లలూ మనమూ హాంఫీ వెళ్ళటం అంటే ఎంతశ్రమా !! ఎంతఖర్చు!! నిజమా అబద్ధమా?" అంటూ చుబుకాన్ని స్పృశించాను.

"అయితే' అయిండి నేనూ వస్తాను" అన్నది. కంఠస్వరాన్ని బట్టి ఆమె కొంత శాంతించిందని తెలుస్తునేఉంది.

"నీవు వస్తానూ, అని అంటావే కానీ. ఈ సంసారం అంతా?"

"సంసారం, సంసారం, అనబోకండి మాటిమాటికినీ, అదేదో పెద్దబరువులాగ." అని విసుక్కుంది.

"అయితే రాకతప్పదన్న మాట?"

"మీరు వెళ్ళటం తప్పకపోతే!"

ఇక ఆవిడతో వాదించి లాభంలేదని తోచింది. పట్టుదల రానేరాదు ఆవిడకు. వచ్చిందో యమపట్టు. తీరిగ్గా ఏదో ఉపాయం ఆలోచించవచ్చునని అప్పటికి ఊరుకొన్నాను. ఆకాశంలో మబ్బులు విడిపోతున్నాయి. కొద్దిగా వెన్నెలవస్తున్నది. ఆమె పెదవులలోనుంచి చిరునవ్వు మెరుస్తున్నది. నాకూ కొంచెం ధైర్యం కలిగి ఆమె పక్కలో ఆనుకొని కూర్చుని ఆరంభించాను.

'ఒక్కసంగతి వింటావూ?'

'ఏమిటి వినేది?'

'చివరంటా విను, తరువాత నీఇష్టం.'

'ఆ చెప్పండీ ఏమిటో? అంటూ లేచి కూర్చున్నది. ఆమా

త్రం దేవీప్రసన్నత చాలు ఇంక భయంలేదు. ఏదో విధంగా మాయజేయలేకపోతానా అన్న ధీమా కలిగింది.

'తాంబూలం ఇచ్చావు కావేం ఇవ్వాళ?'

'మీరు నన్ను అడిగారా?'

'రోజూ అడిగితేఇస్తున్నావా?'

'అడగంది అమ్మ అయినా పెట్టదు!'

'అమ్మ విషయంలో అంతేనేమో కాని, పెళ్లాం అయిన మనిషి అడగకుండానే, పెట్టాలె. అల్లాగ భర్తకు కావలసినవన్నీ ఇస్తూ, భర్తృసేవా పరాయణురాలైన స్త్రీలే పతివ్రతలు అడక్కుండా, భర్తకు ఎన్నో విస్తుప్రలు ఇచ్చినట్లు నిదర్శనాలు ఉన్నాయి పురాణాల్లో!! తెలిసిందా?'

'పురాణాల్లోనా?' అన్నది ఆవిడ ఎంతో సందేహిస్తున్న దానివలె, ఆ మాట నొక్కినొక్కి పలుకుతూ.

'నేనూ, గట్టిగా నొక్కిపలుకుతూ పురాణాల్లో కావాలంటే ఒకటి, రెండు నిదర్శనాలు నీకు చూపగలను, సరా?' అన్నాను.

'అన్నీ చూపారులెండి' అన్నది ఈసడింపుతో.

అల్లాగేం? అరుంధతి ఉంది చూశావూ అరుంధతి!! ఆవిడ ఏంజేసింది అనుకొన్నావూ?

'ఆ, ఏంజేసిందే?' అంటూ మా ఆవిడ నాపై తమలపాకుల ఈనె విసరింది.

'ఏమి చేసిందంటే:.....చెపుతా .... ఒకమారు ఆవిడ భర్తా........ఆవిడ భర్త ఎవరు చెప్పుమా! వెధవ

జ్ఞాపకశక్తి ఇట్లాగ ఏడుస్తున్నది!' అని విసుక్కున్నాను.

కనక మహా తెలిసినట్లే నవ్వింది ఆవిడ నవ్వి 'ఆమె భర్తా ఉండే? ఆగ: ప్రశ్న ఒకటడిగాని. అసి క్షేమని చెప్పేసింది.

'ఆయన ఆయనే ఆముని ఒకరోజున ప్రాతఃకాలముననే స్నాన సంధ్యాదికృత్యముల నిర్వహించి...'

'నిర్వహించి, సహించి శైత్యము వహించి!! ...... చాల్లేండి ఊరుకోండి, మీ కవిత్వమూ, పురాణమూ !!'

'సరే అల్లాగే, అడ్డం రావటం? చివరంటా చెప్పనిస్తావా? కిందటసారి వాగ్దానం చేశావు జ్ఞాపకం ఉందా?'

'మరచిపోలేదు. పొరపాటున వింటానూ అన్నాను. బుద్ధి లేక అన్నాను క్షమించండి.'

'క్షమించటాలు లేవు - వినాలిసిందే.'

'వినాలిసిందే? కానీండి ఇదొక రకం శిక్ష.'

'ఏమైనా అనుకో. వినుమరి ప్రాతఃకాలకృత్యములు నిర్వహించి, అనంతరంగా అడవికి పోయి పెద్ద ప్రొద్దు తపస్సు చేసెను.

'ఏమిటీ వాలకం? ఇప్పుడిప్పుడే పురాణ కాలక్షేపమా! నాకు నిద్రవస్తోంది మీకేం! ఎంతసేపైన మేల్కొనగలరు! కానీండి.'

'విను మరీ, తపస్సుచేసి ఆముని ఇంటికి వచ్చేశాడు.'

'మహా గొప్పపనిచేశాడు. ఇంటికొచ్చి భోజనంచేశాడు అంతేనా?'

'కాదు కాదు. అంత శీఘ్రంగా భోజనం చేస్తే...ఆమె పాతివ్రత్యం ఏమి కనబడుతుంది. నేను చెబుతా నన్న విషయం

ప్రాతివ్రత్యాన్ని గురించి కాదూ ?

'కానీండి తొందరగా.'

'ఆ ఘోరతపస్సువలన ఆయన శరీరం వేడెక్కి ఆయనకు ఎక్కువగా దాహం అయింది. కాని దాహం అని ఆయన అడగనూలేకు. చేత్తో సంజ్ఞ చేయనూ లేదు. అరుంధతి ఆయనకు దాహం అవుతూన్న దన్నసంగతి గ్రహించి, అమృతం లాంటి చల్లటినీరు కమండలంలో పోసి తాగమంది. చూశావా, అల్లాగ......భార్య భర్తకు అడగకుండా ఎన్నో సపర్యలు చేయాలె. ఇప్పుడు ఈ వెధవ తమలపాకులకోసం నేను నోరు తెరుచుకొని అడగాలేం !' అన్నాను.

'ఏమి కల్పనండి ! ఇవిగో తమలపాకులు.'

అని చుట్టిన చిలకలు నాకు అందిచ్చింది. అదివరకే నోట్లో వక్కలున్నాయి. తమలపాకులు వెళ్ళి పోయినాయి నోట్లోకి. నములుతూ మళ్ళీ ప్రారంభించాను.

౪

సరే, ఇప్పుడు అసలు సంగతికి వస్తాను. ఇప్పుడు నేను హంపీ ... వెళ్ళినా, నీవు వస్తానన్నా అక్కడి తమాషాలు చూద్దామనే కదా ?'

'ఆ'

'ఆ, కాదు. అవునా. కాదా ?'

'సరే కానీయ్' అన్నాడు. అవునని కానీ కాదని కానీ అనదే ఆవిడ! ఎల్లా అంటే ఏమి ఒప్పుకొన్నట్లు అవుతుందోనని ఆమె భయం. అంత తెలివిగలది ఆవిడ. నేను మళ్ళీ మొదలు పెట్టి,

'ఇప్పుడు నేను వెళ్ళుతాను హంపీ. వెళ్లి.........' 'తిరిగి వస్తారు. ఇక్కడ నేను బిక్కు బిక్కుమంటూ కూర్చోవాలె. మీరు హాయిగా హంపీలో తమాషాలన్నీ చూస్తూ ఉంటారు! అంతేకాదూ?'

'అల్లాగ......అసహనత్వం అల్లేస్తే ఎల్లాగ చెప్పా? కొంచెం ఓపికపట్టి వింటే సంగతంతా మనవి చేస్తాను.'

'మీరు లక్ష చెప్పండీ......మీతో నేను ప్రయాణం కాక మానను.'

'అల్లా అనబోకు. నీవు గాకుండా ..అక్కడి తమాషాలన్నీ నీవు చూచేలాగున నేను చేస్తాను. సరేనా?'

'ఏం చేస్తారూ? బొమ్మలు చూపిస్తారా?'

'బొమ్మలు చూపించడమే కాకుండా, ప్రతి భవనాన్ని గురించీ, ప్రతి దేవాలయాన్ని గురించీ నీకు చక్కగా వర్ణించి చెబుతాను. దేవాలయం ఎంత ఎత్తో, ఎంత విశాలమో, ఎన్ని గోపురాలున్నవో, అక్కడి శిల్పవైభవం ఎటువంటిదో అంతా చక్కగా వర్ణిస్తాను. దారిలో రైలుప్రయాణం, కొండల మీదుగా వెళ్ళటమూ, కొండలలోనుంచి త్రవ్విన సొరంగాలలో నుంచి రైలు జర్రున పాములాగ పరుగెత్తటమూ మొదలైన

ప్రతివిషయమూ నేను చక్కగా వర్ణించి చెప్తాను" అన్నాను.

ఆ నవ్వుతూఉన్న మా ఆవిడముఖం చూచి నాకు మళ్ళ అఖండమైన జయం కలిగించిన మహా ఆనందం కలిగింది. శ్రీకృష్ణ దేవరాయల తూర్పు పడమరల దిగ్విజయాలే జయాలుం. నా భార్యపైన నాకు కలిగిన అఖండ జయాలే జయాలు !! కాని నా అఖండ జయాన్ని గురించి మాత్రం కీర్తించే వంద మాగధులూ లేరు. కవులూ లేరు. కాని జయం మాత్రం అఖండమైంది.

ఆవిడ నవ్వి అన్నదీ, 'సరే, అల్లాగే. మీరు వెళ్ళిచూచి వచ్చి, వర్ణించి నన్ను సంతోషపెట్టండి. నేనూ ఆ పద్ధతి నే అవలంబిస్తాను. మీకు మట్టుకు అన్నం పెట్టను. పిల్లలూ నేనూ పండుగు తింటాము. కూరలూ పచ్చళ్ళూ పిండివంటలున్నో సహా భోజనం చేస్తాము మీకు వాటిని గురించి వర్ణించి చెబుతాను. మెత్తగా రుబ్బిన పిండితో, నేతితో వండిన గారెలు కరకర తిన్నామనీ, నేతిలో వేయించిన బంగాళా దుంపలు కూడా అవీ, తిన్నామని చెబుతాను! అల్లాగే పచ్చళ్ళూ, వాటి రుచులూ, రంగూ, కమ్మదనమూ, సువాసనా, అన్నిటినీ గురించి వర్ణించి చెబుతాను. మీరు మట్టుకు పస్తు పడుకోండి' అన్నది.

పొడిచింది పోటు! ఎల్లాగ దీనికి సమాధానం? కాక పోతే మొండిగా వెడతానని బయలుదేరాలి. బయలుదేరానో, ఒక పెద్ద గుడ్డలమూట అయిదు పెట్టెలూ ఆముదపుసీసా

'యటపట్టవన్నమాట ! అల్లాగ చేయటం తెలివి తక్కువ తనం కాబట్టి,

'కాంతం అల్లాగే అనటం ? పతివ్రతలు అల్లాగా అంటారా చెప్పు కాంతం ?'

'ఎందుకనటా ?'

'నీకు పురాణాలు సరిగ్గా తెలియవు.....నారదుడి మాట విన్నావుగదా ?'

'వినకపోవాలేసిందే ?'

'విన్నావుగదా. ఆయన పెళ్ళాం ఏంజేసిందో తెలుసునా ? ఆయన త్రిలోక సంచారి. అంటే తన ఇష్టం వచ్చిన దేశానికల్లా వెళ్ళివస్తుండేవాడు. అల్లాగ దేశ దిమ్మరి అయి, అమరపురమూ బ్రహ్మేంద్రపురమూ మొదలైన గొప్పగొప్ప పురాలకూ, దేవేంద్ర, భూలోక సువర్లోక స్వర్గలోకాలకూ, ఆయన తరుచు వెడుతూఉండేవాడు. ఆయన భార్య ఒక్కసారి అయినా, రోసరోసంగాడటం కాని నేను వస్తానని అనటంకాని అన్నదనుకొన్నావా ? లేదు ! ఎప్పుడూ ఒక్కసారి అయినా ఆమె అల్లాగ అన్నది కాదు !! అల్లాగ మహాపతివ్రతలాగ ఉండాలే నువ్వు తెలిసిందా ?

'అవునవును చాల్లెండి, మీ కల్పనా మీరునూ...అసలు నారదుడికి భార్యలేదంటే

తెలుగు విశ్వవిద్యాలయము గ్రంథాలయము

'ఎవరు చెప్పారు నీకు ?'

'ఎవరు చెప్పేదేమిటి [illegible] ...మొన్న గుళ్ళో

మాఘపురాణం చదువుతూ ఉన్నప్పుడుకూడా ఆమాటే విన్నాను.'

'ఇంతేకదా మాఘపురాణం వ్రాసేకాలం నాటికి ఆయనకు వివాహం కాలేదు. దాని తరువాత మత్స్య, కూర్మవరాహాది పురాణాలు వ్రాశారు. వాటిలో ఆయన భార్య సంగతిఅంతా ఉంది. ఈ సంగతి మొన్న మొన్న నే కనిపెట్టారు. ఆయన భార్యపేరు మత్స్యగంధి అనికూడా తెలుసుకున్నారు.'

'ఛా ఛా ఊరుకోండి ! మీ కవిత్వమూ మీరునూ !!'

'పోనీ, అటువంటి పతివ్రతలు లేరంటావా ?'

'ఎటువంటి ?'

'అల్లాగ పతి ఎక్కడికైనా, ప్రయాణం, అయిపోతుంటే వెంటబడి వస్తాను అని అనని వాళ్ళు.'

'ఊహూ.'

'అల్లా అననివాళ్ళు లేరు.'

'లేరూ ? ఎవ్వరూ లేరూ.'

'లేరు. ఎవ్వరూ లేరు.' అని నదురు బెదురూ లేకుండా అన్నది.

'పోనీ' ద్రౌపది పతివ్రతేనా? ఆమె ఏమి చేసింది ? అర్జునుడు ఏదో గుర్రాన్ని తీసుకొని దేశాలమీదికిపోతే ఇంట్లో పడుందా లేదా? లక్ష్మణునిభార్య ఊర్మిళ పన్నెండు ఏండ్లూ ఇంట్లోనే పడుండి నిద్రపోయిందా ? మరి అదీ సంగతి ''

'ఊరుకోండీ. ఒక్కసంగతి మీకు తెలియదు. శ్రీరాముని

వెంట బడి సీత అడవులకు వెళ్ళిందా? సావిత్రి మొగుడి వెంట బడి యమలోకందాకా వెళ్ళిందా? చూశావా. గొప్ప గొప్ప పతివ్రతలంతా అంతే! భర్తను వదలి ఒక్క నిముషం ఉండరు.'

'సరే ఏం చేస్తాను! నీమాటే నిజమని ఒప్పుకొంటాము. ఇంకో విషయం ఏమిటంటే నువ్వు వాళ్ళకంటే కూడా గొప్ప దానివి!!'

'నేనేం' గొప్పదాన్ని... అని అనటంలేదు' అన్నది శాంతం మూతి ముడుచుకొని.

'ఆ! హా! హా! హా!! నీవు నిజంగా వాళ్ళందరికంటె కూడా చాలా గొప్పదానివి!! వాళ్ళు మొగుడివెంట ఒంటరిగా పడ్డారు. నీవుఅయిదుగురు పిల్లలతో వెంటబడుతున్నావు!!'

అవును, నేనూ మహాపతివ్రతనే'అన్నది అమితపెంకెగా.

★

అంతే చివర సంగతిచెప్పేస్తాను. మా భార్యగారి మహా పతివ్రతామహాత్మ్యంవల్ల నాప్రయాణం ఆగిపోయింది......